

మా నమ్మకం నువ్వేనన్నా... బుధవారం మధ్యాహ్నం రొంపిచర్ల మండల కేంద్రంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన స్థానికులు, కార్యకర్తలు, అభిమానులు



జగనన్న కోసం... పిడుగురాళ్ల సభకు ఆర్టీసీ బస్సుల్లో తరలివస్తున్న వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు



జననేతకు గజమాలతో... రొంపిచర్ల మండలం మీదుగా సిద్ధం సభకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గజమాలతో ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్న స్థానికులు, కార్యకర్తలు, అభిమానులు



జగనన్నా... నమస్తే అన్నా... ముఖ్యమంత్రిని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ప్రయాణికులు

క్లుప్తంగా

ప్రభుత్వ విప్ పీఆర్కే రంజాన్ శుభాకాంక్షలు

మాచర్ల: ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాసముండి నెల రోజుల తరువాత రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటారని వారందరికీ రంజాన్ శుభాకాంక్షలని (ఈద్ ముబారక్) పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ముస్లింలు గురువారం జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా అల్లా ఆశీస్సులు పొందాలని ప్రభుత్వ విప్ పీఆర్కే ఆకాంక్షించారు. పల్నాడు జిల్లాలోని ప్రతి ఒక్క ముస్లిం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

కాసు రంజాన్ శుభాకాంక్షలు

పిడుగురాళ్ల : గురజాల నియోజకవర్గంలోని ముస్లిం ప్రజలకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ప్రతి రోజు 5 పూటల నమాజ్ చదివి అల్లాను ప్రార్థిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



వెల్దుర్తి: వేసవిని దృష్టిలో పెట్టుకొని మండల కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమిటీ వెల్దుర్తి బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ పార్కు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయటం హర్షణీయమని ఎస్ఐ వి.శ్రీహరి బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జక్కి ఏసయ్య, చింతమళ్ళ వెంగయ్య, జూపల్లి వెంకటేశ్వర్లు, యరమల చంద్రశేఖర్, బొబ్బిలి పెద కోటేశ్వరరావు, జక్కి పెద రామయ్య, చింతమళ్ళ అంజిబాబు, రాజారావు తదితరులున్నారు.

నీటి ఎద్దడి నివారణపై అవగాహన

వెల్దుర్తి: మండలంలోని రచ్చమల్లపాడు గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల సంఘాల సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాటర్ ఎయిడ్ ఇండియా బ్లాక్ కో ఆర్డినేటర్ మాడెబోయిన గురుప్రసాద్ మాట్లాడుతూ మంచినీటి ట్యాంకుల పనితీరును పరిశీలించామన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వాన నీటిని ఎక్కడికక్కడ భూమి లోపలకి ఇంకింపజేయాలన్నారు. గత 10 సంవత్సరాల నుంచి భూగర్భ జలమట్టం తగ్గుతుందన్నారు. జలమట్టాలు తగ్గకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటికే గ్రామంలో ఐదు వాన నీటి పరిరక్షణ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల సభ్యులు చిన కోటయ్య, ప్రకాష్, వెంకయ్య, రోజ, దాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి

పిడుగురాళ్ల : ముస్లిం సోదరులు నమాజ్ చేసుకునే ఈద్గాల్లో రంజాన్ పండుగ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గఫార్ అన్నారు. బుధవారం ఈద్గాల్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ఈద్గాను రంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముస్లిం సోదరులకు నమాజ్ చేసుకునేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నమాజ్ చేసుకునేందుకు టెంట్‌లు, మంచి నీటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నమాజ్ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు.

ముస్లిం కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తా

ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో మైనార్టీల అభ్యున్నతికి కృషి చేసి ప్రతి ఒక్క కుటుంబానికి మేలు చేసిన ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని ఆయన బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా పని చేయటం జరుగుతుందన్నారు. పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో రహెమానియా మసీదులో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం రాత్రి ప్రత్యేక ప్రార్థన చేశారు. ముస్లిం పెద్దలతో కలిసి దువా నిర్వహించారు. అనంతరం మసీదు బయట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి ముస్లిం కుటుంబాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే రూ.5 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ముస్లింల కోసం చేపట్టడంతో పాటు ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపి స్వయంగా ఇఫ్తార్ విందులో వడ్డించారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ కాలనీ మసీదు అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కార్యదర్శి షేక్ బాషా, మౌలానా, ముక్తీ కలి, మౌజన్ జానీబాషా, ఉప్పలపాటి జాని, కరీముద్దిన్, ముస్లిం పెద్దలు షేక్ బాజి, షేక్ సులేమాన్, అల్లావుద్దీన్‌తో పాటు కౌన్సిలర్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, అబ్దుల్ జలీల్, వార్డు కౌన్సిలర్లు షేక్ మస్తాన్, సుభాని, నాగుల్‌మీరా, కో ఆప్షన్ మెంబర్ అంగార్ బాషా తదితరులున్నారు.



ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



దాచేపల్లి : రైలు నుంచి జారిపడి ప్రయాణికుడు మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని చాపలగడ్డకి చెందిన షేక్ మస్తాన్‌వలి(26) ఘటనలో మృతి చెందాడు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో మస్తాన్‌వలి ఉద్యోగం చేస్తున్నాడు. రంజాన్ పండుగకు ఇంటికి రైలులో వస్తున్నాడు. స్టేషన్ సమీపంలో రైలు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అవివాహితుడు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

రెంటచింతల: మండలంలోని సత్రశాల ఏపీ జెన్‌కో టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముందు ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ(ఫ్లయింగ్ స్క్వాడ్) అధికారి కె.పాపయ్య నేతృత్వంలోని బృందం బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి పాపయ్య మాట్లాడుతూ 2024 మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తూ, చెక్‌పోస్టల వద్ద తనిఖీలు చేపడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రయాణ సమయంలో వాహనాలలో పరిమితికి మించి నగదు, మద్యం, బంగారం, వెండి వస్తువులు తరలింపును నియంత్రించేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడా గ్రామాలలో ఎక్కడయినా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేక పనులకు పాల్పడుతున్నా తమకు సి-విజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతుందన్నారు. వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో కచ్చితంగా వీడియో తీయడం జరుగుతుందన్నారు.



ఏపీ జెన్‌కో టెయిల్‌పాండ్ ప్రాజెక్టు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి పాపయ్య

'మేమంతా సిద్ధం' సభకు మేము సైతం అంటూ...

- గురజాల, మాచర్ల నియోజకవర్గాల నుంచి భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- ప్రత్యేక బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో తరలిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

గురజాల : మేమంతా సిద్ధం పేరుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సు యాత్ర పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లకు చేరుకుంది. గురజాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం సభకు తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో మేమంతా సిద్ధం సభకు భారీగా తరలివెళ్లారు. జై... జగన్ ... జై జై జగన్ అంటూ నినాదాలతో ర్యాలీగా బయలుదేరారు.

దారులన్నీ సిద్ధం సభ వైపే

పిడుగురాళ్ల : దారులన్నీ పిడుగురాళ్ల అయ్యప్పనగర్‌లో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర మేమంతా సిద్ధం బహిరంగ సభవైపే మళ్లాయి. పిడుగురాళ్లలో 33 వార్డుల్లోని ప్రజలు ప్రత్యేక వాహనాలు, ద్విచక్రవాహనాలతో భారీగా తరలివెళ్లారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడిని చూసేందుకు సభా ప్రాంగణం వైపుకు పరుగులు పెట్టారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా వార్డుల్లోని కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో పురుషులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

మాచర్ల రూరల్ నుంచి...

మాచర్ల రూరల్: సంక్షేమ ప్రదాత పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కార్యదక్షుడు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు మేము సిద్ధమంటూ బుధవారం పిడుగురాళ్లలోని సిద్ధం సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం పల్నాడు ప్రాంతానికి విచ్చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు మండలంలోని కంభంపాడు, గన్నరం, జమ్మలమడక, లింగాపురం, కొత్తపల్లి, కొప్పునూరు, తాళ్ళపల్లి, భైరవునిపాడు, అచ్చమ్మకుంట, రేగులవరం తండా తదితర గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రత్యేక బస్సులు, కార్లలో భారీగా తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులున్నారు.



చినగార్లపాడు గ్రామం నుంచి...

సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన శ్రేణులు

రెంటచింతల: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వేదికగా బుధవారం నిర్వహిస్తున్న సిద్ధం సభకు రెంటచింతల మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంతిరెడ్డి నర్సిరెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

సిద్ధం సభకు ఉత్సాహంగా...

కారెంపూడి: పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో అడుగిడిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర, అయ్యప్ప నగర్‌లో జరిగిన బహిరంగ సభకు కారెంపూడి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం భారీగా తరలివెళ్లాయి. మండలంలోని 15 గ్రామాల నుంచి 40 బస్సుల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రకు తరలివెళ్లారు. మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండల పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి సాంబిరెడ్డి, అల్లయ్య, జెడ్పీటీసీ షేక్ షఫీ, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ప్రజలు తరలివెళ్లారు.



గాదెవారిపల్లె గ్రామం నుంచి...

మేమంతా సిద్ధం సభకు తరలిన నేతలు

మాచవరం / పిడుగురాళ్ల రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక వాహనాలు, ద్విచక్రవాహనాల్లో స్వచ్ఛందంగా తరలివెళ్లారు. మాచవరం మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, ఎంపీపీ దారం లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నేసాల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. అదే విధంగా పిడుగురాళ్ల మండల పరిధిలోని గ్రామాల నుంచి మేమంతా సిద్ధం సభకు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

దాచేపల్లి నుంచి తరలివెళ్లిన నాయకులు

దాచేపల్లి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం సభకు మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు బుధవారం భారీగా తరలివెళ్లారు. పిడుగురాళ్ల సమీపంలోని ఆయ్యప్పనగర్ వద్ద జరిగిన మేమంతా సిద్ధం సభకు నగర పంచాయతీతో పాటు గ్రామాల నుంచి భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. మండల, పట్టణ కన్వీనర్లు కోటా కృష్ణ, షేక్ సుభానీ, జెడ్పీటీసీ కృష్ణకుమారి, నగర పంచాయతీ చైర్మన్ సుబ్బమ్మ, మాజీ జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, కొప్పుల సాంబయ్య, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు పున్నారావు, మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, బుర్రి విజయకుమార్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఉన్నారు.



పశర్లపాడు నుంచి సిద్ధం సభకు



రెంటచింతల నుంచి సిద్ధం సభకు



పేటసన్నెగండ్ల గ్రామం నుంచి...



మార్కెట్ యార్డు చైర్మన్ ఆంద్రెయ్య ఆధ్వర్యంలో...



సేవాదళ్ కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో...



పిడుగురాళ్ల నుంచి...



సీనియర్ నాయకుడు పోలు వీరారెడ్డి ఆధ్వర్యంలో...



గంగిరెడ్డిపాలెం నుంచి...



నారాయణపురం నుంచి...

మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ప్రసాద్

దుర్గి: పార్టీని నమ్ముకొని పనిచేసిన ప్రతి కార్యకర్తకు పదవులు అందే విధంగా కృషి చేస్తానని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన పులిమెల ప్రసాద్‌కు ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పీవీఆర్‌లు మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేసి మాట్లాడారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ అభివృద్ధికి సైనికునిగా మాచర్ల గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరే విధంగా పట్టుదలగా పనిచేయాలని వారు కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గ ప్రజలతో మమేకమై సీఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ, సామాజికంగా తీసుకున్న చర్యలను వివరించాలన్నారు. నూతనంగా నియమితులైన ప్రసాద్‌ను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, సర్పంచ్ గొంది నాసరయ్య, కొల్లి హనుమయ్య, పులిమెల వెంకయ్య, దాసు, అన్నారావు, యార్డు డైరెక్టర్ మాచర్ల ఏసయ్య, పులిమెల భాస్కర్, జిల్లెలమూడి శేషయ్య, పేర్ల కొండలు, మట్టపల్లి సోమలింగయ్య, గొంది వెంకటేశ్వర్లు, లింగయ్య, ఊదర బ్రహ్మం, మంచి లక్ష్మీనారాయణ, తోడేటి కొండలు, ఉప్పుతోళ్ళ రామారావు, పాలకీర్తి రవి, దేవరకొండ యలమంద, పొట్టసిరి శ్రీనివాసరావు, ముటుకూరు భగవంతుడు, ముటుకూరు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

46 మంది వలంటీర్లు రాజీనామా

సత్తెనపల్లి: పట్టణంలోని 2, 3, 9, 10, 12, 13, 14 వార్డులకు చెందిన 46 మంది వార్డు వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామా చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డీఈ మధుసూదనరావుకు రాజీనామా పత్రాలను అందించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తమపై చేస్తున్న విమర్శలకు మనస్తాపం చెంది, రాజీనామా చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

చంద్రబాబును చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండారెడ్డి

మాచర్ల రూరల్: ఎన్నికల్లో ఓట్లు, సీట్లు కోసం ఏ పార్టీతోనైనా జతకడతాడు. బూటకపు వాగ్దానాలు, హామీలు ఇచ్చే చంద్రబాబు తీరును చూసి ఊసరవెల్లి కూడా అసహ్యించుకుంటుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మార్కొండారెడ్డి విమర్శించారు. బుధవారం కంభంపాడు గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు మోదీ దేశానికి పట్టిన చీడపురుగని, కాంగ్రెస్‌తో చెట్టాపట్టాలు వేసుకొని.. నేడు అదే మోదీతో జతకట్టి ఎన్నికల్లో పోటీ చేస్తున్న చంద్రబాబు నైజం చూస్తే సిగ్గనిపిస్తుందని, సీఎం జగన్ ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థను దేశ వ్యాప్తంగా ప్రశంసిస్తున్న సమయంలో వలంటీర్లది మూటలు మోసే ఉద్యోగమని చంద్రబాబు అంటే ఆయన దత్తపుత్రుడు వలంటీర్లు అమ్మాయిలను ట్రాకింగ్ చేసి వారి మిస్సింగ్‌కు బాధ్యులని అన్నారు. వేకువజామునే పింఛన్ పంపిణీ చేసి పండుటాకులకు అండగా నిలుస్తున్న వారిపై చంద్రబాబు దుష్ట కూటమి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి సుమారు 30 మంది ప్రాణాలను బలిగొనడం చంద్రబాబు రాక్షసత్వానికి పరాకాష్ట అన్నారు. వలంటీర్ల సేవలను ఆపి శునకానందం పొందిన చంద్రబాబు నేడు వలంటీర్లకు రూ.10 వేలు ఇస్తాననడం చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు నిదర్శనమన్నారు.



ఓటు హక్కుపై అవగాహన



రెంటచింతల: ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవడానికి ఎన్నికల సంఘం ఓ ప్రత్యేక వాహనం ద్వారా వారిలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పెదప్రోలు శంకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని గోలి, మల్లవరం గ్రామాలలో ఆయన ప్రత్యేక వాహనం ద్వారా ఓటర్లలో చైతన్యం కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని గ్రామాలలో స్వేచ్ఛగా..స్వతంత్రంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవా లన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతి గ్రామంలో ప్రత్యేక వాహనం ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరూ ఆవేశానికి లోనుకావద్దని శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శి సుబ్బారావు ఉన్నారు.